సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 23 నవంబర్ 2024 పేజీలు 8

ఎన్టీటీపీఎస్ డస్ట్ సమస్యతో...

# గాలి, నీరు కాలుష్యం



- ఫిల్టర్లు పనిచేయటం లేదు
- గత ప్రభుత్వం నిర్వహణకి ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవటం వల్లే ఈ ఇబ్బందులు
- రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఉద్యోగులు
- రెండు నెలల్లోపు సమస్య పరిష్కారం
- నిధులు విడుదల చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు 2
- ఎంపీ కేశినేని శివనాథ్



## జల క్రీడల శిక్షణ కేంద్రం వినియోగంలోకి తేవాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే మండలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప చేసే నాగాయలంక జల క్రీడల శిక్షణ కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో మిగతా 2లో...



అభివృద్ధి పనులు చేపట్టి..

# ఆదర్శ గ్రామాలను తీర్చిదిద్దండి

- మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచడమే ముఖ్య ఉద్దేశం
- నిధులు మంజూరు చేసి 3 ఏళ్లైన పనులు చేపట్టలేదు
- నిధులు మురిగిపోయే అవకాశం ఉంది
- వెంటనే సవరించిన అంచనాలతో పరిపాలన ఆమోదం పొందండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీలు అధికంగా నివసించే ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన అమలుపై ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద తొలి దశలో 2018-19 నుండి 2020-21 సంవత్సరాలకు 38 గ్రామాలను, రెండవ దశలో 2022-23 సంవత్సరానికి 40 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలోని గ్రామాల అభివృద్ధికి 6.24 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు అధికంగా నివసించే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. నిధులు మంజూరు చేసినప్పటికీ మిగతా 2లో



## అవినీతిలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన మాజీ సీఎం జగన్

- రాష్ట్రాన్ని బాగు చేస్తానని అందర్నీ నట్టేట ముంచాడు
- జగన్‌తో కలసి నడిచేవారు వైసీపీలో కొనసాగితే దేశద్రోహంలో భాగస్వాములవుతారు
- దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ పురోగమిస్తుంది
- మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు 7 లో..

## పోలీస్ కల్చర్‌లో 'పెరేడ్' అంతర్భాగం



- పోలీసు వ్యవస్థకు ఏఆర్ సిబ్బంది వెన్నెముక
- పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాలు పని చేయాలి
- జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు
- ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా దర్బార్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ శాఖలోని ఆర్మడ్ రిజర్వ్, హోంగార్డ్స్ సిబ్బందికి, శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పెరేడ్‌కు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆర్ఐ సతీష్ కుమార్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. పెరేడ్‌కు హాజరైన ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీ ప్లటూన్ల వారీగా ఇన్స్పెక్షన్ చేసి, సిబ్బంది 2

అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు

## ఎల్లప్పుడూ గుర్తింపు

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్ రావు



**పామర్రు నవంబర్ 22 మేజర్ న్యూస్ :** అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు కె. ఎస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాల సందర్భంగా పామర్రు మండలంలో 2024వ సంవత్సరంలో పదవి విరమణ చేసిన, అలాగే ఈ సంవత్సరం జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఉత్తమ మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)




అభివృద్ధి పనులు చేపట్టి..

# ఆదర్శ గ్రామాలను తీర్చిదిద్దండి

మూడు సంవత్సరాలుగా పనులు చేపట్టక, ఖర్చు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ అలా చేస్తే నిధులు మురిగిపోయే అవకాశం ఉందని స్పష్టం చేస్తూ వెంటనే సవరించిన అంచనాలు అందజేసి పరిపాలన ఆమోదం పొందాలని సూచించారు. ఈ నిధులను ముఖ్యంగా సీసీ రహదారులు, మురికి కాలువలు నిర్మాణంతో పాటు మంచినీరు పారిశుధ్య మౌలిక సదుపాయాలు, నిధులు లేక అర్ధాంతరంగా నిలిచిపోయిన పాఠశాలలు, అంగన్వాడి భవనాలలో మరుగుదొడ్లు, అంగన్వాడీ భవనాలు నిర్మాణం, సౌర విద్యుత్ దీపాలు వంటి సదుపాయాల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. నిధులను ఏ పనులకు ఖర్చు చేయాలో మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నప్పటికీ కొందరికి అవగాహన లేకపోవడం సరైనది కాదన్నారు. ఇదివరకే చేపట్టిన కొన్ని పనులను వెంటనే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇకపై ప్రతి మంగళవారం జరుగుతున్న పంచాయతీరాజ్ తదితర ఇంజనీరింగ్ విభాగాల సమీక్షల్లో ఈ పథకం అమలుపై కూడా సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈసారి జూమ్‌లో సమావేశం నిర్వహిస్తామని, ఆలోగా ప్రతిపాదనలు పంపి పరిపాలన ఆమోదం పొందాలని స్పష్టం చేశారు. ఈ పథకం కింద చేపట్టే పనులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు రెండు ఒకటి కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ నిధులతో చేపట్టే మురికి కాలువల నిర్మాణం సరిగా ప్రణాళిక రూపొందించాలని, అవుట్ ఫాల్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అలా కాకుండా చేస్తే ప్రయోజనం లేదని పంట పొలాలల్లోకి నీరు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జడ్పీ సీఈవో కే కన్నమ్మ నాయుడు, డ్వామా పిడి శివప్రసాద్ యాదవ్, డిపిఓ అరుణ, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిఎల్పివోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ గుర్తింపు



ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయుల సన్మాన సభ పామర్రు లో జరిగింది. పామర్రు లోని అనిస్సీఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు సమాజంలో గౌరవింపబడతారన్నారు. అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎందరినో తీర్చిదిద్ది పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు అభినందనీయులు అన్నారు. తమ వృత్తిలో ఎంతోమందిని ఉన్నతంగా తీర్చిదిద్దడంతో ఉన్నతులుగా ఎదిగిన ఆయా కుటుంబాలు ఉపాధ్యాయులకు ఎంతో రుణపడి ఉంటాయన్నారు. అలాగే తమ వృత్తిలో నిబద్ధతతో పనిచేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డుల అందుకున్న ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా లక్ష్మణరావు అభినందించారు. అవార్డులు అందుకోవడం వారి బాధ్యతలను మరింత పెంచాయని, ఈ విషయాన్ని గుర్తించి మరింత కష్ట పడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 జి.జగన్ మోహన్ రావు మండల విద్యాశాఖ అధికారి -2 గుమ్మడి పద్మ వాణి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు, కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షుడు జె.లెనిన్ బాబు, కృష్ణాజిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, సహాధ్యక్షులు నీలం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావు, జిల్లా కార్యదర్శులు లంక నరేంద్ర, పి.వి.రమణయ్య, అబ్దుల్ హబీబ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్. శివరామకృష్ణ ప్రసాద్ (ప్రాకర్ల), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అంకా రవి,(కూర్మాపురం) లతోపాటు 2004లో పదవీవిరమణ చేసిన పలువురు ఉపాధ్యాయులను యుటిఎఫ్ పామర్రు శాఖ తరపున ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీటీపీఎస్ డస్ట్ సమస్యతో గాలి, నీరు కాలుష్యం

**ఫిల్టర్లు పనిచేయటం లేదు**

**గత ప్రభుత్వం నిర్వహణకి ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవటం వల్లే ఈ ఇబ్బందులు**

**రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఉద్యోగులు**

**రెండు నెలల్లోపు సమస్య పరిష్కారం**

**నిధులు విడుదల చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు**

**ఎంపీ కేశినేని శివనాథ్**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలోని ఎన్టీటీపీఎస్ నుంచి విడుదలయ్యే డస్ట్ కారణం తాగునీరు, గాలి తీవ్రంగా కాలుష్యమై ఆ ప్రాంత వాసులు అనారోగ్యానికి గురి అవుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గుంటుపల్లిలోని రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఉద్యోగులు, కాలనీ వాసులు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కి వినతి పత్రం అందజేశారు. వర్క్ షాప్ కాలనీలో నివాసం వుంటున్న 500 కుటుంబాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లోని శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధి బృందం ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. ఎన్టీటీపీఎస్ నుంచి డస్ట్ పైకి విరజిమ్ముకుండా ఏర్పాటు చేసిన ఫిల్టర్లు పనిచేయటం లేదని, అందువల్లే ఈ పరిస్థితులు ఏర్పాడ్డాయని వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ అంశం తన దృష్టిలో వుందని, ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయటానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎన్టీటీపీఎస్ నిర్వహణకి ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవటం వల్లే ఈ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. రెండు నెలల్లోపు ఆ సమస్యను పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి నల్లకుంట నుండి వ్యాగన్ వర్క్ షాప్ వరకు రోడ్డు పాడైపోయిందనే విషయం తీసుకురాగా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ ఆర్ కే ప్రసాద్ బ్రాంచ్ చైర్మన్ బిఎల్వి ప్రసాద్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్, సెక్రెటరీ కె రాజ్ కుమార్ లతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జల క్రీడల శిక్షణ కేంద్రం వినియోగంలోకి తేవాలి



(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నాగాయలంక లో కృష్ణానది బ్యాక్ వాటర్ జల క్రీడలకు అనువుగా ఉన్న అంశాన్ని గుర్తించి జల క్రీడల శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేసి భవనాలు సైతం నిర్మించారని తెలిపారు. నాగాయలంక లో శిక్షణ పొంది జాతీయ స్థాయికి ఎదిగిన ఇద్దరు బాలికలు జాతీయ స్థాయి పతకాలు సాధించారని తెలిపారు. అయితే గత ఐదేళ్లలో వైసీపీ పాలకులు జల క్రీడల శిక్షణ కేంద్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, మనుగడ లేకుండా చేశారన్నారు. శిక్షణ కేంద్రం భవనాలు టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు పూర్తయినప్పటికీ వాటి పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు. ఈ జల క్రీడల శిక్షణ కేంద్రం పరిస్థితిని ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నుంచి రూ.రెండు కోట్లు నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి సారించి భవనాలు పూర్తి చేయించి, జల క్రీడల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు.

# పోలీస్ కల్చర్‌లో 'పెరేడ్' అంతర్భాగం






(మొదటిపేజీ తరువాయి)

టర్న్ అవుట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెరేడ్ అనేది పోలీస్ కల్చర్ లో అంతర్భాగమని, ఎఆర్ సిబ్బంది పెరేడ్ ప్రదర్శన బాగా చేశారని, పెరేడ్, స్పోర్ట్స్ మీట్ ల ద్వారా సిబ్బందిలో టీమ్ వర్క్‌ను, క్రమశిక్షణను, ఐక్యమత్యాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో దోహదపడతాయన్నారు. పోలీసు వ్యవస్థకు ఏఆర్ సిబ్బంది వెన్నెముక లాంటిదని, ఏదైనా లా & ఆర్డర్ సమస్య తలెత్తినప్పుడు ఎఆర్ సిబ్బంది చాలా కీలకంగా వ్యవహరిస్తారు. ప్రతి సందర్భానికి అందరూ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని, బందోబస్త్, ఎస్కార్ట్ విధులు పట్ల చాల అప్రమత్తంగా ఉండాలని, ఏఆర్ సిబ్బంది మానసికంగా, శారీరకంగా ఫిట్ గా ఉండాలని, 6000 అడుగులు తప్పకుండా నడవాలని, పోషకాహారంతో కూడిన మితమైన ఆహారం తీసుకుంటూ, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మనం ఉపయోగించే మైదానాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎల్లప్పుడు వ్యాయామం చేయడం, విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి రిమార్కు లేకుండా ఉండాలని తెలిపారు. ఏఆర్ పోలీసు సిబ్బంది క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాలని, విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన, పోలీస్ శాఖ ప్రతిష్టకు కళంకం తెచ్చే విధంగా సిబ్బంది వ్యవహరించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. దర్బార్" కార్యక్రమంలో సిబ్బంది వారి యొక్క సమస్యలను తెలియపరచగా జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని, తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించారు. అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ డే లో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, ఏ ఆర్ డి ఎస్ పి వెంకటేశ్వరరావు, ఆర్ ఐ లు,ఆర్ యస్ ఐ.లు,సిబ్బంది పాల్గొన్నారు.



# మోటార్ సైకిల్ దొంగతనం కేసులలలో నిందితుడు అరెస్ట్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, డీసీపీ కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్స్ ఏడీసీపీ ఎం. రాజా రావు, పర్య వేక్షణలో సెంట్రల్ ఏ.సి.పి డి. దామోదర రావు ఆధ్వర్యంలో, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్, ఎం. రామ్ కుమార్, పటమట ఇన్స్పెక్టర్ వి. పవన్ కిషోర్ వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగతనాలు చేసే అనుమానితుల కదలికల పై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సిసిఎస్ బృందానికి రాబడిన సమాచారం మేరకు లా అండ్ ఆర్డర్ పటమట పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో శుక్రవారం ఉదయం 10.00 గంటకు, ఆటోనగర్ చెక్ పోస్ట్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా అటుగా బండి పై ఒక వ్యక్తి పోలీసుల వారిని గమనించి బండి వెనుకకు తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించిన అతన్ని అదుపులోనికి తీసుకుని విచారించారు. విచారణలో నిందుతుడు పేరు తమ్మిశెట్టి వెంకటేష్, తండ్రి పేరు లక్ష్మి నారాయణ, వయస్సు 24 సంవత్సరాలు, మాదాల గ్రామం, ముప్పాళ మండలం, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా అని తేలింది, ఇతను పాత నేరస్తుడు, ఇతని పై గుంటూరు జిల్లా, ఎన్టీఆర్ జిల్లా లో ఐదు కి పైగా దొంగతనం కేసులు కలవు, అనేక మార్లు జైలు కు వెళ్లి వచ్చాడు, ఇతను గంజాయి త్రాగడం, మద్యం సేవించడం చెడు వ్యసనాలకు బానిస అయ్యాడు, ఈ క్రమం లో ఇతను పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మోటార్ సైకిల్స్ ని దొంగతనం చేయడం జరిగిది. ఇతని వద్ద నుంచి హోండా యాక్టీవ (ఏపీ 40 సీఎస్స 4832), హోండా యాక్టీవ (ఏపీ 16 సీహెచ్ 6098),, బజాజ్ డిస్కవర్ (ఏపీ 16 ఏఎఫ్ 1442) మూడు మోటార్ సైకిల్స్ ని స్వాధీన పరుచుకొని అరెస్ట్ చేశారు.

### రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం,

## నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!

**అమరావతి, నవంబర్ 22 , మేజర్ న్యూస్:** : ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో!

మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయట పడ్డాడు? అనేది తెలియాలంటే వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమా చూడాల్సిందే.. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు. ప్రతి ఒక్కరి నటన ప్రేక్షకులను ఆకట్టుకోగా, భావోద్వేగం, హాస్యం మేళవింపుతో సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య సంయుక్తంగా నిర్మించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి. వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీ నగర్ సుబ్రమణ్యం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు!






### కుక్కల సమస్యను పరిష్కరించాలని ఈవోకి వినతి

వత్సవాయి,నవంబర్ 22, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో కుక్కల సమస్యలుఅధికంగా ఉండటం చేత వాటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ ఈవో కి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా 15000 మంది ప్రజలు నివసిస్తున్నారని మండల కేంద్రంగా ఈ గ్రామం ఉంది వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు ప్రజలు వచ్చి వెళ్తున్నారని అన్నారు. స స్కూలుకు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతులు వీరందరూ కూడా కుక్కల బెడద వల్ల తీవ్రమైన ఇబ్బందులకు, భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.ఒంటరిగా చిన్నపిల్లలను స్కూలుకు వెళ్ళాలి అంటే తల్లిదండ్రులు భయాందోళనలో ఉన్నారు. కావున పంచాయతీ ఈవో ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,శాఖ సభ్యులు జి వెంకటేశ్వర్లు, వై వెంకటరత్నం, పి వెంకయ్య, బి పుల్లయ్య, కె రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### యార్లగడ్డలో ఉచిత పశువైద్య శిబిరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కృష్ణామిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండల పశువైద్యుల సహకారంతో మండల పరిధిలోని యార్లగడ్డ గ్రామంలో పాలకేంద్రం ఆవరణలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. శిబిరంలో పాడి, చూడి పశువులకు, లేగ దూడలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మినరల్ మిక్చరు, లివర్ టానిక్లు అందించారు. పాలసంఘం అధ్యక్షులు బొబ్బా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మిల్క్ యూనియన్ మేనేజర్ గోపీనాథ్, ఏజీఎం అన్వేష్, విశ్రాంత ఏడీ లింగం ప్రసాద్, పశువైద్యశాఖ అధికారులు డాక్టర్ మనోజ్, డాక్టర్ నందకిషోర్, సూపర్వైజర్ సురేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పశువైద్య అధికారులు, సిబ్బంది శిబిరంలో సేవలందించారు.



### ఐడియాఫోర్జ్ యొక్క ఫ్లైట్ పెట్రోల్ యుఏవితో ప్రజా భద్రత, ట్రాఫిక్ నిర్వహణలో విప్లవాత్మక మార్పులు

**విజయవాడ మేజర్ న్యూస్:** డ్రోన్ టెక్నాలజీలో అంతర్జాతీయంగా అగ్రగామిగా వెలుగొందుతున్న ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ దాని విప్లవాత్మక ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్ను ఒక సేవా పరిష్కారంగా ప్రజా భద్రత, చట్ట అమలులో విప్లవాత్మక మార్పులు చేస్తోంది. ఈ వినూత్న యుఏవి పరిష్కారం ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర ప్రతిస్పందన, నేరాల నివారణలో కొత్త ప్రమాణాన్ని నిర్దేశించనుంది. సంక్లిష్టమైన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అధునాతన సాంకేతికతతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఫ్లైట్ పెట్రోల్, రాష్ట్ర పోలీసు బలగాలకు కార్యాచరణ సామర్థ్యాన్ని, ప్రజా భద్రతా ఫలితాలను మెరు టగుపరచనుంది. చురుకైన ట్రాఫిక్ నిర్వహణ, చట్టాన్ని అమలు చేయడం ద్వారా సురక్షితమైన, తెలివైన నగరాలను రూపొందించడానికి ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు ఐడియాఫోర్జ్ సహకారం అందిస్తోంది.

### ఐఐటీ బాంబేతో సామ్సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ అవగాహన ఒప్పందం



**విజయవాడ మేజర్ న్యూస్:** నోయిడాలోని సామ్సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే (ఐఐటీ బాంబే)తో అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా పరిశ్రమ విద్యాపరమైన సహకారం కోసం తన నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం ఎస్ఆర్ఐ -నోయిడా, ఐఐటీబాంబే కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ ఆరోగ్యం, ఇతర క్లిష్టమైన రంగాలలో పురోగతిని అన్వేషిస్తాయి. ఐదేళ్ల భాగస్వామ్యం ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను సులభతరం చేస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థులు, అధ్యాపకులకు సామ్సంగ్ ఇంజనీర్లతో కలిసి పనిచేసే అవకాశాన్ని అందిస్తుంది. ఇది డిజిటల్ హెల్త్, ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ఐఐటీ బాంబే నుండి ప్రత్యేక శిక్షణ, ధ్రువీకరణ కార్యక్రమాలతో సామ్సంగ్ ఇంజనీర్లను సన్నద్ధం చేస్తుంది.

### నాటు సారాను అరికడదాం.. ఆరోగ్య స్థితిని కాపాడుకుందాం



**రెడ్డిగూడెం, నవంబర్ 22,మేజర్ న్యూస్:** నవోదయం...సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం సి ఎస్ ఐ చర్చ్ ఆవరణలో జరిగిన నవోదయం సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ లో పాల్గొన్న నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాటు సారా వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని గుండె, కాలేయం, మెదడు, మూత్రపిండాలు, పనితీరు మందగించి మరణాలు సంభవిస్తాయని, నాటు సారా తయారీలో నాణ్యత లోపించిన బెల్లం, పండ్ల తొక్కలు, చెక్కలు అపరిశుభ్రమైన నీరు, అమ్మోనియా, నవాసారం,పట్టిక,ఈస్ట్ లాంటి పదార్థాలు వాడి తయారుచేసిన సారా ను ప్రజలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షణిస్తోందని నాటు సారాను తయారు చేయడం, అమ్మడం సేవించడం చట్టరీత్యా నేరమని ప్రజలు గౌరవ మర్యాదలు, ఆర్థిక స్థితి,ఆరోగ్య స్థితి కోల్పోతారని నాటు సారాను అరికడదామని నాగేశ్వరరెడ్డి అన్నారు. మైలవరం ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం అమ్మడం సేవించడం వలన కలిగే అనర్థాలు ఎక్సైజ్ చట్టం కేసులు వారికి కలిగే ఇబ్బందులు, ప్రజలకు జరిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ, రమణ, డాక్టర్ సందేశ్,రెడ్డిగూడెం ఎస్ఐ మోహన్ రావు, డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక వన సమారాధనలో శివనామ స్మరణ

**కోడూరు మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని మాచవరం గ్రామంలో కొలువుతీరిన శ్రీ రామేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు గ్రామీణ యువజన వికాస సమితి అధ్య



క్షులు మండలి వెంకట్రామ్, సీనియర్ న్యాయవాది జనసేన నేత మత్తి శ్రీనివాసరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితుల వేదమంత్రాల నడుమ వందలాది మంది మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన కార్తీకవనసమారాధన సంతర్పణను స్వీకరించారు.

## యూటీఎఫ్ మహాసభలు జయప్రదం చేయండి



**రెడ్డిగూడెం నవంబర్ 22, మేజర్ న్యూస్:** ఈ నెల 24 తేదీన ఎంబివికె. విజయవాడలో జరుగబోయే ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభలు జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. రెడ్డిగూడెం ఉన్నత పాఠశాల లో జరిగిన యూటీఎఫ్ రెడ్డిగూడెం మండల సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శులు బీసీహెచ్ వి సూర్య నారాయణ, పి.భవాని,మండల అధ్యక్షులు కట్టా రవి బాబు,ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం,మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి దర్శించుకున్న సిఐ వెంకటేశ్వర్లు



**జగ్గయ్యపేట,నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం గల శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయాన్ని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన సిఐ వెంకటేశ్వర్లుకు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు వేద ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి జయప్రకాష్ తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ కార్యనిర్వాహన అధికారి, సహాయ కమిషనర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలను సహించేది లేదు



### జడ్పీటీసీ సభ్యురాలిపై టీడీపీ నేతలు మండిపాటు

**గన్నవరం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు గన్నవరం జడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్‌రాణి మాట్లాడుతున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు పడమట రంగారావు, నాయకులు బోడపాటి రవికుమార్, బుస్సే నాగప్రసాద్, బడుగు ఝాన్సీ ఇతరులతో కలిసి తెలుగుమహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమా మాట్లాడుతూ.. జడ్పీటీసీగా గెలిచిన మూడేళ్ల కాలంలో ఒక్క రోడ్డు నిర్మాణం, ప్రజాసమస్యను పరిష్కరించారా అని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరుడు గొంది పరంధామయ్య అనే వ్యక్తి ప్రభుత్వ వాగు స్థలం ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలకు వినియోగించుకోవడం, అక్రమ కట్టడాలు నిర్మిస్తే అధికారులు మూడుసార్లు నోటీసీలు ఇచ్చిన అనంతరం కూల్చివేశారన్నారు. అధికార అండదండలతో చేసిన అక్రమణలను సీఆర్డీఏ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు కూల్చివేస్తే దానిని కక్ష సాధింపు చర్యగా అభివర్ణించడంపై తీవ్ర విమర్శలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి బాధితులపైనే అక్రమ కేసులు, నాయకుల ఆస్తుల కూల్చివేతలు చేసినప్పుడు ఎక్కడి వెళ్లారంటూ జడ్పీటీసీ సభ్యురాలు ఏఈ.రాణిని ప్రశ్నించారు. తమ ఇంటి ముందు ఉన్న రోడ్డులోని గోతులు పూడ్చలేని స్థితిలో ఉండి అనవసర విమర్శలు చేయడం తగదన్నారు. ఇకపై కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై స్థానికంగా తప్పుడు ప్రకటనలు ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి కుమార్, రాష్ట్ర టి.యన్.టి.యూ.సి కార్యదర్శి బుస్సే నాగ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు పడమటి రంగారావు, మాజీ యమ్.పి.టి.సి సభ్యులు బేతాళ ప్రమీలారాణి, టిడిపి నేతలు దూబా శాంతమ్మ, మోజస్, బడుగు ఝాన్సీ, మున్నా రామకృష్ణ, కారంపూడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు వెంటనే క్షమాపణ చెప్పాలి




**జగ్గయ్యపేట,నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కార్యాలయంలో మీడియా సమావేశం జగ్గయ్యపేట వైస్సార్సీపీ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువారం శాసన మండలిలో ముస్లింలపై ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. 100 ఎలుకలను తిన్న పిల్లి హజ్ యాత్రకు వెళ్లి వచ్చింది అని శాసనమండలిలో అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు అతను మైనార్టీలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంటులో ప్రవేశపెడుతున్న వర్క్ బోర్డు తీర్మానాన్ని అందరూ కలిసి ఏకగ్రీవంగా ఖండించాలని మైనార్టీలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని వాళ్ళు ఎప్పటినుంచో భారత దేశంలో కలిసి జీవిస్తున్నారని వాళ్ళని విభజించి పాలించి వారికి ఇబ్బంది పెట్టటం వారి ఆస్తులను నిబంధనలు మార్చటం సరైన పద్ధతి కాదని వాటిని వెంటనే ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు ఫిరోజ్, జుబేర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ముడుపుల అవినీతికి పాల్పడిన గౌతం అదానిని వెంటనే అరెస్ట్ చేయాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ స్థాయిలో అవినీతికి పాల్పడిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సన్నిహితుడైన గౌతం మదానిని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఎం మచిలీపట్టణం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదానీ గ్రూపు పాల్పడిన అవకతవకాలాన్నిటిపై స్వతంత్ర సంస్థతో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని, అవినీతికి పాల్పడిన ఆదానిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోనేరు సెంటర్లో నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి మాట్లాడుతూ 2020 – 2024 మధ్యకాలంలో లాభదాయకమైన సౌర విద్యుత్ కాంటాక్టను అదాని దక్కించుకోవడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ఉన్నత స్థాయి వ్యక్తులకు 2029 కోట్లు ముడుపులు మొట్ట చెప్పటం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం లాంటి అవకతవకల వ్యవహారాన్ని స్వతంత్ర సంస్థ తో దర్యాప్తు చేయాలని, భారీ ముడుపుల స్కామ్ కి పాల్పడిన గౌతమ్ అదానిని, ఆ కంపెనీకి చెందిన మరొక ఆరుగురు ఎగ్జిక్యూటివ్ ని వెంటనే కేసు పెట్టి అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ భారీ కుంభకోని కుంభకోణా నికి పాల్పడిన దానిని తక్షణ అరెస్ట్ చేయాలని రాజకీయ నాయకులకు, ఉన్నత అధికారులకు 1750 కోట్లు లంచం ఇచ్చినట్లు బట్టబయలు అయిం దని తక్షణమే అదానిని అరెస్ట్ చేయడంతో పాటు ఆయన సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ అదానీ కుంభకోణంపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టు కేసు దాఖలైన విచారణ చేయడానికి కేంద్రం నిరాకరిస్తుంది అన్నారు.సౌర విద్యుత్తు కాంట్రాక్టులు దక్కించుకోవడంలో అదా నీ ద్వారా లంచాలు తీసుకున్న అధికారులపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. జయ రావు మాట్లాడుతూ సౌర విద్యుత్తు కాంట్రాక్టర్ దక్కించుకోవడంలో అవినీతికి పాల్పడిన సందర్భంలో కేంద్ర,రాష్ట్ర ప్రజలపై అదనపు బారాలు మోపే విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు టి చంద్రపాల్, ఎండి యూనస్, కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఎంఏ బెనర్జీ, నాయకులు బి సత్యనారాయణ, ఈడే రామారావు హమాలి కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంఎస్ఎం ఈ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎంఎస్ఎం ఈ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబంధిత అధికారులతో సమావేశమై, జిల్లాలో ఎంపీడీవోలు, డి ఆర్ డి ఏ మెప్మా జిల్లా పరిషత్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) సర్వే నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మెస్ ఎంఈ సర్వే నిర్వహించాలని ఆదేశించిందన్నారు. దీని ఉద్దేశం పారిశ్రామిక వ్యాపార వర్తక వాణిజ్య ఏ యూనిట్ ఎక్కడుంది అనే సమాచారం సేకరించి ఎమ్మెస్ ఎంఈ సర్వే కోసం ఇచ్చిన యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది సేవలు వినియోగించుకోవాలన్నారు వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు అర్బన్‌లో ఎక్కువగా రూరల్‌లో తక్కువగా ఉంటాయన్నారు. కావున మచిలీపట్నం, వైఎస్ఆర్ తాడిగడప, గుడివాడ వంటి అర్బన్ ప్రాంతాల్లో అక్కడి సిబ్బందితో పాటు గ్రామీణ సచివాలయాల సిబ్బందిని కూడా ఈ సర్వే కోసం వినియోగించాలని ఇందుకోసం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. జనవరి లోపు ఈ సర్వే పూర్తి చేయాలన్నారు ఇది ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అన్నారు.

ఈ సర్వేలో సేకరించవలసిన సమాచారం ముందుగా వర్తక వాణిజ్య వ్యాపార పారిశ్రామిక సంస్థలకు ముందుగా తెలియజేయడానికి వారి వారి అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించుకుని, అట్టి సమాచారంతో వారు సిద్ధంగా ఉన్నప్పుడు సర్వే త్వరగా పూర్తవుతుందన్నారు. ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో ఈ సర్వే చేపట్టిందన్నారు భవిష్యత్తులో ప్రభుత్వ ప్రోత్సాహకాలుగాని ఇతరత్రా ప్రయోజనాలు వారికి అందించేందుకు గాని, ఎం ఎస్ ఎం ఈ విస్తృత పరిచేందుకు అభివృద్ధికి ఈ సమాచారం తోడ్పడుతుందన్నారు. తద్వారా ఎమ్మెస్ ఎం ఈ కింద అనేక యూనిట్లు స్థాపించుటకు, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు జూమ్ కాన్ఫరెన్స్లో పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెస్ ఎం ఇ సర్వే గురించి అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు తదితరులు జూమ్ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.



## శంకర్ కుటుంబానికి పరామర్శ

**ఏ.కొండూరు. నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బెజవాడ శంకర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం శంకర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి శ్యావల దేవదత్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎం రామారావు, బి పూర్ణచంద్రరావు, షేక్ ఆదామ్ షరీఫ్, బి ఆదిశేషు, జే కిషోర్ పలువురు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డేతోనే దోమల నిర్మూలన



**ఏ.కొండూరు, నవంబర్ 22 మేజర్ న్యూస్:** ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం వల్ల దోమలు నిర్మూలన చేయవచ్చని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీ బాబు పేర్కొన్నారు. మండలంలోని పాత కొండూరు గ్రామాన్ని శుక్రవారం సందర్శించి ఇంటింటికి తిరిగి లార్వా వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి తగు సిబ్బందికు సూచనలు ఇచ్చారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారంగా వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులకు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, బాబు వలి సిబ్బంది పాల్గొన్నారు.



## విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు

**నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్:**తమిళనాడు రాష్ట్రంలోని సీనియర్ న్యాయవాది శ్రీకన్నని, అతి కిరాతకముగా, నడిరోడ్డుపై, దారుణంగా హత్య చేయడం జరిగింది. దానికి నిరసనగా, విశాఖపట్నంలోని మహిళ లా స్టూడెంట్ పై, గ్యాంగ్ రేప్ చేసినందుకు గాను నిరసనగా శుక్రవారం నంది గామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన నందిగామ కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం ముందు నిరసన తెలియజేశారు. నడిరోడ్డుపై హత్య చేసిన నిందితుడని, విశాఖపట్నంలోని విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిపిన, దోషులను కఠినంగా శిక్షించాలని, నిరసన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, పంది ప్రకాష్, బొబ్బిళ్ళపాటి భాస్కరరావు, పాపట్ల ప్రపోజీరావు, కోట దేవదాసు, వేల్పుల కిషోర్, దారెల్లి అరుణ కుమార్, నూతక్కి తారా సింగ్, జెట్టి కృష్ణ,బలుసు పాటి సురేష్, ముళ్లపాటి అశోక్,బెజవాడ గోపి,బాబు, అంజి బాబు, గోపి,తదితరులు పాల్గొన్నారు.




## ఫార్మసీ విద్యార్థులు ర్యాలీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వ విద్యాలయం ఫార్మసీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ర్యాలీ చేపట్టారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాలు సందర్భముగా ఫార్మసీ విద్యార్థులకు రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీనీ రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు ప్రారంభించారు. అనంతరం సీజనల్ వ్యాధులు, మందుల వినియోగం పై శారదా నగర్ లో ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఆచార్య మారుతి, సహా ఆచార్య సుజాత, సహాయ ఆచార్యులు శాంతి కృపా, అమల, విష్ణు, హనుమంతరావు, శిరీష, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత గురించి

## విద్యార్థులకు శక్తి టీం అవగాహన



నందివాడ,మేజర్ న్యూస్: గుడివాడ నియోజకవర్గ పోలీసు సర్కిల్ పరిధిలో శక్తి టీంగా యువ మహిళా కానిస్టేబుల్‌ను ఇద్దరిని చొప్పున నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ సమాజం లో మహిళల పట్ల జరిగే నేరాలు జరగకుండా చేపట్టే ముందస్తు చర్యలు గురించి విద్యార్థులకు వివరించారు. సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన, రోడ్ ప్రమాదాలు, అగ్నిమాపక అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాల పై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని, మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో విద్యార్థులు కీలకమని అని విద్యార్థులకు తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువత అనేక రుగ్మతలు కొని తెచ్చుకుంటున్నారని, అలాగే అర్హత లేకుండా యువత ద్విచక్ర వాహనాలు వాడడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అని అన్నారు. ఈ కార్ర్యక్రమంలో ఉపాధ్యాయులు, యువ శక్తి కానిస్టేబుల్స్ శిరీష, నాగమణి, కానిస్టేబుల్ సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ బాలకృష్ణ





**పెనుగంచిప్రోలు,నవంబర్ 22, మేజర్ న్యూస్ :** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు గ్రామాలలో గల రైతు సేవ కేంద్రాలను(ఆర్ ఏస్ కె) ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా అక్కడ ఉన్న సిబ్బంది విఏఏలు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో ధాన్యం సేకరణ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విఏఏ రైతులను సంప్రదించి ధాన్యం సేకరణకు షెడ్యూలింగ్ తయారు చేసుకోవాలి అని ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు ధాన్యంలోని తేమ శాతంను ఎప్పటికి అప్పుడు పరీక్షించాలి అని ఆయన తెలిపారు.

రైతు సేవ కేంద్రంలో సరిపడా గోనెసంచులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని రైతులు కనీస మద్దతు ధర పొందే విధంగా చూడాలని రైతులు అందరు ఈ అవకాశామును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె భాస్కర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించిన రహదారుల మరమ్మత్తుల గురించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రసిద్ధ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీకమల కన్నుమూత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో సుప్రసిద్ధ వైద్యురాలిగా పేరొందిన డాక్టర్ లక్ష్మీకమల(75) (డాక్టర్ మదుసూధనరావు సతీమణి) శుక్రవారం ఉదయం చల్లపల్లిలోని స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. సుదీర్ఘకాలం పాటు భర్త డాక్టర్ మదుసూధనరావుతో కలిసి చల్లపల్లిలో కళా నర్సింగ్ హోమ్లో డాక్టర్ లక్ష్మీకమల వైద్య వృత్తిని కొనసాగించారు. లక్ష్మీకమలకు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు వైద్యులుగా స్థిరపడ్డారు. డాక్టర్ లక్ష్మీకమల భౌతికకాయానికి శనివారం చల్లపల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## స్మశానవాటిక అభివృద్ధికి రూ.50 వేల విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక ఒకటవ వార్డులో మన కోసం మనం ట్రస్ట్, గ్రామస్థుల ఆధ్వర్యంలో చేపట్టిన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం చల్లపల్లి ప్రముకులు వరదా రామలింగేశ్వరరావు - రాణి దంపతులు రూ.50వేల విరాళాన్ని అందచేశారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్ కె.ప్రసాదు విరాళం చెక్కును అందించారు. స్మశానవాటిక అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని డిఆర్ కె.ప్రసాద్ అన్నారు. విరాళం అందించిన రామలింగేశ్వరరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదేళ్లలో చల్లపల్లిలో 30వేలకు పైగా మొక్కలు నాటారు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచీ పదేళ్లలో చల్లపల్లి గ్రామంలో 30వేలకు పైగా మొక్కలు నాటినట్లు స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డి ఆరెకె.ప్రసాద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛ ఉద్యమం ఎంతో దోహపడుతోందన్నారు. 3300వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైవే రోడ్డు నుంచీ గంగులవారిపాలెం వెళ్లే రోడ్డులో ఇరువైపులా మొక్కలు నాటారు. తెల్లవారుజామున నాలుగున్న నుంచీ ఆరు గంటల వరకూ స్వచ్ఛ సేవలో పాల్గొన్న కార్యకర్తలు, గంగులవారిపాలెం గ్రామస్థులు 140 గద్దగోరు పూలమొక్కలు, ఏడు మామిడి మొక్కలు, పనస, సపోటా మొక్కలు, స్పెతోడియా మొక్క, 13 సువర్ణగన్నేరు మొక్కలు మొత్తంగా 166 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ టి. పద్మావతి, డాక్టర్ ఎం. వరప్రసాద్, గంగులవారిపాలెం పెద్ద బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ






**కోడూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు వార్షిక తనిఖీల్లో భాగంగా కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫైలు ఫైళ్లు తనిఖీ నిర్వహించారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యువకుమార్, కోడూరు స్టేషన్ ఎస్ఐలు పాల్గొన్నారు. తొలుత కోడూరు స్టేషన్ సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు, వాటికి సంబంధించిన సమాచారాన్ని స్థానిక సీఐ, ఎస్ఐ లను అడిగి తెలుసుకున్నారు. బాదిత అర్జీదారుల నుండి రిసెప్షన్ వ్యవస్థ సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని. మహిళలు, చిన్నారులు, వృద్ధుల సమస్యలను సానుకూలంగా విని సామరస్యంగా వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. స్టేషన్ వరకు వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టుకు నివేదికలు అందించాలని చెప్పారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ షీట్స్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వారి ఫోటోలను, వేలిముద్రలను సేకరిస్తూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేర నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి సైబర్ నేరాలను నియంత్రించుటకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. 1930 హెల్ప్ లైన్ ను ఏ విధంగా ఉపయోగించాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలలో వివరించాలన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేసి గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. మహిళా పోలీసులతో సమావేశమై వారి యొక్క విధుల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.

## సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్ఫూర్తితో ఉచిత సేవలు

### సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి




**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో పేద విద్యార్థుల కొరకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అభిమానులు కేపి స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ ద్వారా అతిత్వరలోనే ఆన్ లైన్ ద్వారా ఉచితంగా సాఫ్ట్వేర్ కోర్సులు నేర్పబడును. దీని ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆసక్తి గల వారు తమను 98854 37919 అను నెంబరులో సంప్రదించగలరు ఈ అవకాశాన్ని ఎన్టీఆర్ జిల్లా లో ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చని వారు తెలిపారు.

## తెలంగాణ మద్యం అమ్మితే కఠిన చర్యలు



**కంచికచర్ల నవంబర్ 22 మేజర్ న్యూస్ :** తెలంగాణ మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస స్పష్టం చేశారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వీరులపాడు మండలంలోని దొడ్డ దేవరపాడు గ్రామంలో శుక్రవారం కె.పుల్లారావు అనే వ్యక్తి వద్ద 11 తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. తెలంగాణ మద్యం ఎవరైనా తీసుకువచ్చి అమ్మినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ఘాటుగా హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ఎస్సై హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయురాలు లీల్లెమ్మకు సన్మానం చేయడానికి సిద్ధమే : హెచ్ఎం శ్రీలత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు జడ్పీ హైస్కూల్లో పనిచేస్తూ గత నెలలో పదవీ విరమణ చేసిన తెలుగు పండితురాలు ఏస్ లిల్లీమ్మకు ఘనంగా సన్మానించి ఆమెను గౌరవించడానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక పాఠశాల హెచ్ఎం ఎం శ్రీలత తెలిపారు. జి కొండూరులో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో హెచ్ఎం శ్రీలత మాట్లాడుతూ స్థానిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న లిల్లెమ్మ అక్టోబర్ నెల లో పదవి విరమణ చేశారని,కాగా గత నెల 31 తేదీన దీపావళి పండుగ సెలవు దినం. అంతకు ముందు రోజు 30 వ తారీఖున లోకల్ హాలిడే అవటం వలన ఆమెకు సన్మానం చేయలేదని హెచ్ఎం పేర్కొన్నారు. ఈ విషయమై కు ఆమె కు తెలియజేసినట్లు హెచ్ ఎం తెలిపారు. ఇప్పటికైనా తెలుగు ఉపాధ్యాయురా లు కిసన్మానం చేయటానికి సిద్ధంగా ఉన్నామని, ఆమె సహకరించాలని హెచ్ఎం పేర్కొన్నారు.

## భవిత విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సత్య సాయి 99 వ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆట వస్తువులు అవసరమైన ఉపకరణాలను అందజేశారు. సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు సనకా నాగ మునీశ్వర రావు, మానేపల్లి ఋషీ లు భవిత కేంద్రానికి మండల విద్యాశాఖ అధికారి ఎన్ శివశంకర రావు చేతుల మీదుగా విద్యార్థులకు ఉపకరణాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము భవిత కేంద్రానికి సత్యసాయి సేవా సమితి ద్వారా సహాయం అందిస్తున్నామని చెప్పారు సేవా కార్యక్రమం చేస్తున్న వారిని ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర ఐ ఈ ఆర్ టి లు నాగ దుర్గ, నాగమణి లు పాల్గొని శిక్షణ పొందుతున్న చిన్నారుల సామర్థ్యాల మెరుగుదల గురించి వివరించారు.

# ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : విద్యార్థులు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించు కోవాలని ఆరోగ్య భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వేకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధన్వంతరి జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన వారోత్సవాలలో ఆయన మాట్లాడుతూ, 24 సంవత్సరాల క్రితం నవంబర్ 28 కృష్ణ త్రయోదశి నాడు వేకనూరు గ్రామంలో ఆరోగ్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.వ్యక్తి ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, గ్రామ ఆరోగ్యం, తద్వారా ఆరోగ్య భారతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యంగా విద్యార్థులను ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ వంగర శేషగిరి రావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు జ్వరము, జలుబు,పాము కాటు మున్నగు వానిపై ప్రథమ చికిత్స పై అవగాహన కలిగించారు. ఆగిపోయిన గుండె ఊపిరితిత్తుల పనిని తిరిగి ప్రారంభం చేసే సీ పీ ఆర్ ప్రక్రియ ద్వారా ఎలా చేయాలో విద్యార్థులచే, ఉపాధ్యాయుల చే చేయించారు. గుండె పోటు వలన చనిపోయిన వారిని దీని ద్వారా తిరిగి బ్రతికించ వచ్చని ఈ ప్రక్రియ యువత అలవర్చు కుంటే గుండె పోటు తో చనిపోయిన వారిని ఎనిమిది నిమిషాలలో సీ పీ ఆర్ చేసి బ్రతికించవచ్చని ఉదాహరణలతో తెలియజేశారు. ప్రధానోపాధ్యాయిని శ్రీలక్ష్మీ దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎం శ్రీనివాసరావు, డి గోపి ఎ.వి.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతిలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన మాజీ సీఎం జగన్

- రాష్ట్రాన్ని బాగు చేస్తానని అందర్నీ నట్టేట ముంచాడు
- జగన్‌తో కలసి నడిచేవారు వైసీపీలో కొనసాగితే దేశద్రోహంలో భాగస్వాములవుతారు
- దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ పురోగమిస్తుంది
- మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి గురించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అసెంబ్లీలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ శుక్రవారం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అవినీతి అంతర్జాతీయ స్థాయిలో ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్లో భారీ సౌరవిద్యుత్ ప్రాజెక్టులను కట్టబెట్టేందుకు ప్రయివేటు సంస్థల నుంచి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి రూ.1,750 కోట్లు లంచం తీసుకున్నారని సాక్షాత్తూ అమెరికా దర్యాప్తు సంస్థే నిర్ధారణకు వచ్చిందన్నారు. అధిక ధరలకు సౌరవిద్యుత్ కొనేలా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బి.ఐ) తేల్చి చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు.ఒక్క అవకాశం అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాగు చేస్తానని నమ్మించి, అందరినీ జగన్మోహన్ రెడ్డి నట్టేట ముంచాడని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించాడన్నారు. ఒకప్పుడు సీబీఐ, ఈడి కేసుల్లో చిన్నదొంగ అనుకుంటే ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతిలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి బాగోతం వల్ల అందరం తలదించుకునే పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే పాతికేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలపై ఎంతో ఆర్థిక భారాన్ని మోపాడని పేర్కొన్నారు. గతంలో ఆయనతో కలిసి పని చేసినందుకు తెలుగు జాతికి క్షమాపణలు తెలియజేస్తున్నానన్నారు. కాకుంటే ముందుగానే జాగ్రత్తపడి జగన్మోహన్ రెడ్డిని వదిలించుకున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.దార్శనికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధిని మళ్లీ పట్టాలెక్కించాలని సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి పనిచేస్తున్నామన్నారు. అవినీతిలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించినందుకు జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న లూటీ విషయాన్ని గుర్తు చేస్తూ జగన్మోహన్ రెడ్డితో పాటు అదే పార్టీలో కొనసాగితే ఆయన చేసే దేశద్రోహంలో వైసీపీ నాయకులు కూడా భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు.

# శాసనమండలి సభ్యుల దృష్టికి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు



విజయవాడ మేజర్ న్యూస్ : గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల బృందం పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు, శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి రావు,పరుచూరి అశోక్ బాబులను కలిసి 15 అంశాలతో కూడిన వినతిపత్రం అందించి అన్నీ అంశాలను వారితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారం చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ కల్పించాలని,డేట్ ఆఫ్ జాయినింగ్ నుండి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని,పదోన్నతులు కల్పించాలని,వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను అర్హతప్రకారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని,అన్నీ విభాగాల ఉద్యోగులకు మెరిట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీనియారిటీ లిస్టలు తయారు చేయాలని,సరెండర్ లీవ్స్ జమ చేయడం కోసం అవకాశం కల్పించాలని, దివ్యాంగ ఉద్యోగులకు క్షేత్రస్థాయిలో ఔట్ డోర్ విధుల నుండి విముక్తి కల్పించాలని, ప్రొబేషన్ ఆలస్యంగా డిక్లేర్ చేసిన కాలానికి అరియర్స్ చెల్లించాలని,ఉద్యోగులకు ప్రతి ఏడాది క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయాల్లో స్టేషనరీ ఖర్చులు కేటాయించాలని, వార్డు పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులకు ఇతర సచివాలయ ఉద్యోగులతో పాటు పనివేళలు కల్పించాలని, సంక్షేమ విద్యా సహాయకులు, వార్డు విద్యాకార్యదర్శులకు ప్రమోషన్ ఛానెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధానంగా క్షేత్ర స్థాయి సర్వేలు ఒకేసారి అనేక పనులను అప్పగించడం వలన ఉద్యోగులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలియజేసి తగిన పరిష్కారం చేయాలని సర్వేల కోసం ప్రజల నుండి బయోమెట్రిక్, ఒన్ టైం పాస్వర్డ్ తీసుకోకుండా సర్వే జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు సంక్షేమ విద్యాసహాయకులకు ప్రమోషన్ ఛానెల్, సమస్యల పరిష్కారం కోసం రెండు పేజీల ప్రత్యేక వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన శాసనమండలి సభ్యులు పి.అశోక్ బాబు మాట్లాడుతూ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ఉద్యోగులకు మేలు చేసేలా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తూర్పు రాయలసీమ శాసనమండలి సభ్యులు ఫెడరేషన్ అందించిన వినతిని వెంటనే రాష్ట్ర మానవ వనరులు, ఐ.టి, ఆర్.టి.జి మంత్రి నారా.లోకేష్ కు అందించి తప్పనిసరిగా తగిన విధంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యులు వేపాడ. చిరంజీవి రావు మాట్లాడుతూ సచివాలయాల శాఖ పట్ల తనకు పూర్తి విషయ పరిజ్ఞానం ఉందని ఉద్యోగులు మంచి తెలివి తేటలు కలవారని ఉద్యోగుల సేవలు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నతంగా వినియోగించుకునేలా పూర్తిగా సహకారం అందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యాలయంలో చర్చిస్తున్న సమయంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్ర శాసనమండలి సభ్యులు బి.రాంగోపాల్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల.అంకమ్మ రావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి డా.జవహర్ బాష,రాష్ట్ర సమాచార కార్యదర్శి యన్.రాజేష్ బాబు,బాపట్ల జిల్లా అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనక దుర్గమ్మ వద్ద భారీ అన్న సంతర్పణ



బంటుమిల్లి మేజర్ న్యూస్: కృష్ణాజిల్లా బంటుమిల్లి శ్రీకనక దుర్గమ్మ దేవాలయం వద్ద శుక్రవారం భారీగా అన్నదానం నిర్వహించారు. దశరా ఉత్సవాల సమయంలో వాతావరణం అనుకూలంగా లేకపోవడం, వర్షాలు కారణంగా డెంగ్యూ, ఫ్లూ జ్వరాలు ప్రబలడం వల్ల "అన్న సంతర్పణ" కార్యక్రమం నిలిపివేశారు. నేడు కార్తీక మాసం కారణంగా శుక్రవారం ఉదయం 11.30 గంటల నుండి సాయంత్రం వరకు అన్న



దానం కొనసాగింది. ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు ఈ కార్యక్రమం నిర్వహించారు.దసరా ఉత్సవాలు అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు ఘనంగా నిర్వహించారు. వారి బంధువర్గం 10 రోజులు అమ్మవారి అలంకారాలను వేయించారు. అమ్మవారి ఊరేగింపు కూడా నిర్వహించారు.. బంటుమిల్లి నుండి కాకుండా పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు ఆలయ వద్దకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ



రెడ్డిగూడెం: నవంబర్ 22,మేజర్ న్యూస్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 23, 24 తేదీల లో అనగా శనివారము, ఆదివారములలో ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు డివిజన్, రెడ్డిగూడెం మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలోపోలింగ్ బూత్ స్థాయి అధికారులు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారని. అర్హులైన వారు ఫారం 6,7, 8 లలో దరఖాస్తులను పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని తహసిల్దార్ సుశీల దేవి, తెలిపారు.

# ముగిసిన వార్షిక సప్తాహం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఆంధ్ర వాల్మీకి వాసు దాసు స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నసంతర్పణ జరిగింది మండల పరిధిలోని మోదుమూడి రామాలయంలో కార్తీక మాసం ఏకాదశిని పురస్కరించుకొని ప్రారంభమైన వార్షిక సప్తాహము ఈనెల 19వ తేదీ ముగిసినది. ఈ కార్యక్రమంలో భాగముగా 20 వ తేదీ శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ సంకీర్తన 21, 22 తేదీలలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించి. అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వేకు వ జామునే స్వామివారిని విశేషంగా అలంకరించి,ప్రత్యేక పూజలు అభిషేకాలు విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణాలు చేశారు. భక్తులకి కావలసిన ఏర్పాట్లను బచ్చుమురళీకృష్ణ, బచ్చుఆదినారాయణరావు పర్యవేక్షించారు.

# రాణితోటలో మెప్మా బజార్ ఏర్పాటు

స్వయం శక్తితో మహిళలు అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు ప్రోత్సాహం
ప్రతి డివిజన్‌లలో స్టాల్స్ ఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు చర్యలు
18వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వేముల దుర్గారావు



**కృష్ణలంక, మేజర్ న్యూస్:** విజయవాడ నగరపాలక సంస్థ-మెప్మా మహిళ పొదుపు సంఘాల ద్వారా తయారు చేయబడిన ఉత్పత్తులను శుక్రవారం రాణి తోటలో ప్రదర్శ స్టాల్స్‌ను మెప్మా బజార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ 18వ డివి జన్ అధ్యక్షులు వేముల దుర్గారావు పా ల్గొని మహిళా సంఘాలు తయారుచేసిన వస్తువులను తిలకించి వేముల దుర్గా రావు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను స్థాపించినదే నారా చంద్రబాబు నాయుడు అని అలాగే మహిళ స్వయం కృషితో స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఆనాడు ప్రోత్సహించి వారికి 0 వడ్డీతో రుణాలు పెంచి ఈరోజుకి అధికారం ఉన్నా లేకపోయినా మహిళ పట్ల ఎంతో గౌరవంతో వారు ఆత్మ అభిమానులతో బతకాలని వారికి ప్రోత్సహిం చడం జరిగిందన్నారు. మరల కూటమి ప్రభుత్వం వచ్చి మరి వారికి మరల గతంలో ఉన్న ప్రోత్సాహాలని ఇచ్చి డ్వాక్రా సంఘాలను ప్రోత్సహిస్తారని మహిళా లోకానికి తెలియజేస్తున్నా మన్నారు. ఈ మెప్మా బజార్ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రోత్సా హంతో ప్రతి డివిజన్లో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తారు. ఈ కార్యక్రమం లో సీడీఓ ఉమామహేశ్వరి, సీజ్ నాగలక్ష్మి స్థానిక టీడీపీ నాయకులు మైలమూరి పిరుబాబు, వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి వెంకటరమణ పాల్గొన్నారు.

## భగవాన్ సత్యసాయి జన్మదిన వేడుకలు



**నందిగామ, నంబర్ 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని సత్య సాయి మం దిరంలో భగవాన్ సత్యసాయి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజకార్యక్రమంలో జగన్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మో హనరావు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి వారు శాంతి, ప్రేమ, సేవను ప్రపంచానికి తెలియజేస్తూ పూర్తిగా ఆచరణలో పెట్టిన మహోన్నతమైన శక్తి అని కొనియాడారు. ఆయన బోధనల ప్రభావంతో భక్తులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. స్వామి వారి జన్మదిన వేడుకల లో భాగస్వామిని చేసిందకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, స్వామి వారి భక్తులు,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మల్లన్న గుడిలో సామూహిక కుంకుమార్చనలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సకల సౌభాగ్యాలు కోసం అమ్మవారి అనుగ్రహం కోసం శుక్రవారం ఉదయం మహిళలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేశారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాం బా సమేత మల్లిఖార్జున స్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద సా మూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కొలచెన లక్ష్మీ నిర్మల శ్రీ లలితా సహస్రనామ పారాయణం గానం చేయగా భక్తులను బాగా ఆకట్టుకుంది. కార్తీక మాసంలో మహిళలు సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయ ణంలో పాల్గొనడంవల్ల అమ్మవారి అనుగ్రహం తమకు లభిస్తుందని, సకల సౌభాగ్యాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సహాయకులు వాసుదేవాచార్యులు, గోవర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 24న ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విబో హాస్పిటల్స్ ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఈనెల 24వ తేదీన మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించనున్నట్లు డాక్టర్ టి. విశ్వనాథ్ తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ 6 వేలకు పైగా సర్జరీల అనుభవంతో విజయవాడలో అత్యాధునిక వసతులతో విబో హాస్ప టల్ పేద, మధ్యతరగతి వారి కోసం తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిం చడం జరుగుతోంది అన్నారు. 24వ తేదీన మచిలీపట్నం లో నిర్వహించే ఉచి త మెడికల్ క్యాంపులో బోధకాలు, థైరాయిడ్, మొలలు, పులిపిర్లు, సోరి యాసిస్, ఎర్నియా పాత గాయాల వలన ఏర్పడిన మచ్చలు, సాగిన చెవి రం ధ్రాలు, తెగిన చేతి లేదా కాలి వేళ్ళను తిరిగి అమర్చుట, గోరుచుట్టు, కొవ్వు గడ్డలు, చర్మ సౌందర్యం, ముఖ సౌందర్యం, మానని గాయాలు, అధిక బరు వు, బట్టతల, జుట్టుకు సంబంధించిన సమస్యలు వంటి వివిధ సమస్యలతో బాధపడే వారికి ఉచిత వైద్య సలహాలు అందించి ఉచితంగా మందులు అం






దించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు సూ చించే కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది అన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలసౌరి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్, కొనకళ్ళ నారా యణరావు సహకారంతో ఈ మెడికల్ క్యాంపు ఉచితంగా నిర్వహించడం జరుగుతోంది అన్నారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజల కోసం వి బో హాస్పటల్ విజయవాడ వారు చక్కటి ఉచిత మెడికల్ క్యాంపును మన మచిలీపట్నంలో నిర్వహిస్తున్నం దున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్య దర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇం చార్జ్, పి.వి.ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు, బత్తిన అగస్తీశ్వర రావు, విబో హాస్పిటల్ సిబ్బంది, బి.వెంకట్రావు, ఎస్ శివరాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పైన గుంతలను త్వరగా పూడ్చండి

### కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో ఉన్న రోడ్ల పైన గుంతలు త్వరి తగతిన పూడ్చాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం ఇంజనీ రింగ్ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్లో కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదే శాల మేరకు గుంతలు లేని నగ రంగా విజయవాడను ఉంచాలని, నగరంలో ఉన్న అన్ని రోడ్లపై గుంతలను త్వరితగతిన పూడ్చాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూ సుకోవాలని, అధికారులను ఆదేశించారు. నగరంలో ఉన్న రోడ్లపై గుంతల ను, ప్రతి వార్డ్‌లో పూడ్చుకుంటూ, వార్డుల వారీగా ఒకవైపు గుంతలను మ రో వైపు డ్రైన్‌ల మరమతులను పూర్తి చేస్తూ రావాలన్నారు. పనులు జరిగేట ప్పుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.

## రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



**ఏ.కొండూరు. నవంబర్ 22 మేజర్ న్యూస్:** రైతులు తమ పంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఏవో టిప్పు సుల్తాన్ తెలిపారు. ఏ కొండూ రులో శుక్రవారం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట పొలాలకు భీమా కట్టుకోవటానికి కామన్ సర్వీస్ సెంటర్ సి ఎస్ సి లో రబీక్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ అయింది అన్నారు. ఆధార్ కార్డ్, పట్టాదార్ పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్, క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, ఫోన్ నెంబర్ తీసుకొని మీసేవ కేంద్రాల్లో భీమా చేయించుకోవాలని కోరా రు. కౌలు రైతులు కూడా అర్హులన్నారు. వరి, మొక్కజొన్న, సెనగ, జొన్న, పెసర, మినుము, వేరుశనగ పంటలకు ప్రీమియం చేయటం జరుగుతుంద న్నారు. రైతుల కట్టాల్సిన ప్రీమియం వరి పంటకు ఎకరానికి రూ.435లు, మొక్కజొన్న పంటకు ఎకరానికి 352, సెనగ ఎకరానికి రూ.56లు చెల్లిం చాలని ఈ పంటలు ఇన్సూరెన్స్ డిసెంబర్ 15వ తేదీ లోపు చేయించుకోవాలని కోరారు.

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు దుప్పట్లు పంపిణీ



**ఏ.కొండూరు. నవంబర్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని పోలిశెట్టిపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకా రంతో శుక్రవారం వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు ఏ రవికుమార్ శుక్రవారం తెలిపారు. విజ యవాడ దుర్గా ఘాట్, వినాయక గుడి ప్రాంతాల్లోవరద ప్రాంత ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందించారు.

18వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య'
అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999